సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శనివారం 02, మార్చి 2024 పేజీలు - 8


# వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది కలగకుండా చూడాలి

## కలెక్టర్ దాసరి హరిచందన



నల్గొండ జిల్లా బ్యూరో

వేసవి కారణంగా గ్రామాలు, పట్టణాలలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి వివిధ అంశాలపై గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, ఎంపిడీవోలు, మున్సిపల్ కమీషనర్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వేసవి కారణంగా మొక్కలు ఎండిపోయేందుకు అవకాశం ఉన్నందున క్రమం తప్పకుండా మొక్కలకు నీరు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డివో నాగిరెడ్డి, జెడ్పిసీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ మురళి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, నల్గొండ మున్సిపల్ కమీషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు ఈ జూమ్ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలునాయక్

వివరాలు 8లో

# ఎడ్ల పందాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి



చిలుకూర్ మేజర్ న్యూస్ః మండలంలోని బేతవోలు గ్రామంలో శుక్రవారం కనకదుర్గమ్మ జాతల సందర్భంగా ఎద్దుల పందాలను కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు వారి పండుగ సంప్రదాయాలను అంద రూ గౌరవించాలని కనకదుర్గమ్మ జాతర సందర్భంగా ప్రతి సంవత్సరం ఎద్దుల పందాలు, కోలాటాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వట్టికూటి నాగయ్య, బజ్జూరి రవీందర్ రెడ్డి, వట్టికూటి ధన మూర్తి, బజ్జూరి వెంకట్‌రెడ్డి, ముసుగుల వీరారెడ్డి, నెమ్మాది సైదాబాబు, వంగూరి రమేష్, సిపిఐ రాష్ట్ర కారవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సీపీఎం పార్టీ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, పచ్చిపాల వేణు, తాళ్లూరి శ్రీనివాస్, జానకిరామాచారి, మోలుగూరి నాగరాజు, కుర్ర అచ్చయ్య, జానీమియా పాల్గొన్నారు.

# ప్రజా పాలన ధరఖాస్తులలో వివరాలను సరిచేసేందుకు సేవా కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి



నల్గొండ జిల్లా బ్యూరో

శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజాపాలన సందర్భంగా లబ్దిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తులలో ఏదైనా కారణం చేత వివరాలు ఇవ్వని, ప్రత్యేకించి గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలకు సంబంధించి ఎల్పీజి గ్యాస్ కనెక్షన్ నంబర్, విద్యుత్ వినియోగదారు నంబరు ఇవ్వనట్లయితే ఇప్పుడు ఏర్పాటు చేసే సేవ కేంద్రాల ద్వారా సమచారాన్ని సరిచేయాలని తెలిపారు. రాష్ట్ర డీజీపి రవిగుప్తా మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందన దీప్తి, జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపివో మురళి, డీఈవో భిక్షపతి, జిల్లా ఇంటర్మీడియడ్ విద్యాశాఖ అధికారి దస్రునాయక్, ఇతర అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ పై సెట్టింగ్ జడ్జితో ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలి

8లో

# విజయవంతంగా విజయ సంకల్ప యాత్ర సభ



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్ర సభలో ఉత్తరప్రదేశ్ ఉపముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్ మాట్లాడుతూ దేశ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి 400 సీట్లు రావడం ఖాయమని అన్నారు. విజయ సంకల్ప యాత్ర జనాధారణ వెళ్ళు ఎత్తుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజెపి వైపు ప్రజా ధారణను చూసి భయంతో ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావటం లేదని ఆయన మండిపడ్డారు. టిఆర్ఎస్ బిజెపి పొత్తు అని పొంతన లేని మాటలతో ప్రజల్లో మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్లమెంట్ సీట్లు గెలవడం ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పని అయిపోయిందని నేడు దేశానికి ఆదర్శం నరేంద్ర మోడీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చునులో విఫలమవుతున్నారని మండిపడ్డారు. 500కు సిలిండర్ అమలు చేస్తున్నారంటూ మొదటగా మొత్తం డబ్బులు చెల్లిస్తే బ్యాంక్ అకౌంట్‌లో సబ్సిడీ అమౌంటు పడడం జరుగుతుందని ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన అన్నారు. వారు మాట్లాడే మాటలకు చేతలకు పొంతన లేనిది ఎద్దేవా చేశారు. దేశంలో సంక్షేమ పథకాలకు అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్న ఎక్కడ వాటి ప్రచారం చేయడం లేదని మండిపడ్డారు. జాతీయ రహదాలకు త్వరలోనే నరేంద్ర మోడీ శంకుస్థాపన చేస్తారని సూచించారు. వికసిత్ భారత్ పేరిట రాబోయే 20 సంవత్సరాల్లో మన దేశం నరేంద్ర మోడీ తీసుకునే

మిగతా 2లో

# డీఎస్పీని కలిసిన బీసీ సంఘం నేతలు

నల్గొండ జిల్లా బ్యూరో

ఇటీవల నల్గొండ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కొలను శివరాం రెడ్డిని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు బీసీ నాయకులు డీఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు డిఎస్పీని కలిసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మునాస ప్రసన్న కుమార్, ప్రధాన కార్యదర్శి భరత్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి సదాశివలు పాల్గొన్నారు. అదేవిధంగా సూర్య దినపత్రిక జిల్లా బ్యూరో ఎం యాదగిరి, హోలియా జర్నలిస్ట్ నామ లింగయ్యలు కలిసి డీఎస్పీకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూ నల్గొండలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల పాటు 30, 30ఎ పోలీస్ యాక్ట్ 1861 అమల్లో ఉంటుందని ఆయన తెలిపారు. పోలీసులు ముందస్తు అనుమతిలేనిదే ప్రజలు, ప్రజాప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు నిర్వహించరాదన్నారు.



సూర్య



# సమాజంలో వివిధ రంగాల్లో ఆర్థికంగా ఉన్న వారు నిరుపేదలను ఆదుకోండి

### – చండూరు సీఐ అట్టి వెంకటయ్య

### గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ





చండూర్, మేజర్‌న్యూస్ ః రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు జనరవి నెల ఒకటో తేదిన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం శుక్రవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు మూడవ నెల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా సి.ఐ. వెంకటయ్య, తెలంగాణ ఉద్యమకారుడు శిరంశెట్టి శ్రీధర్ బాబులు ముఖ్య అతిథులుగా హాజరై, వారు మాట్లాడుతూ నాలుగు పైసలు సంపాదిస్తే అయినవారిని మర్చిపోతున్న నేటి రోజుల్లో తన కండ్ల ముందు పేదరికంతో అల్లాడుతన్న వారికి ఆసరగా ఉండాలన్న ధ్యేయంతో డాక్టర్ కోడి శ్రీనివాసులు స్థాపించిన గాంధీజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ చెరుపల్లి రామయ్య, సత్యనారాయణ, బుషజపాక యాదగిరి, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నడిగూడేం పిఏసిఎస్ ఛైర్మన్ పుట్టా రమేష్ పై నెగ్గిన అవిస్వాసం

### తాత్కలిక ఛైర్మన్‌గా వైస్ ఛైర్మన్ గుండెపూరి రాములు

నడిగూడేం,మేజర్‌న్యూస్:నడిగూడేం పిఏసిఎస్ ఛైర్మన్ పుట్టా రమేష్ పై పాలక వర్గం సభ్యులు పెట్టిన అవిస్వాసం నెగ్గినట్లు డిసిఓ పద్మ తెలిపారు.గురువారం సంఘం కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో పదిమంది డైరక్టర్ లు హాజరు కాగా పది మంది అవిస్వానికి అనుకూలంగా చేతులెత్తినట్లు తెలిపారు.ఛైర్మన్ పై అవిస్వాసం నెగ్గడంతో వైస్ ఛైర్మన్‌గా ఉన్న గుండెపూరి రాములుకు తాత్కాలిక ఛైర్మన్‌గా భాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకంటెంట్స్ కామినేని పద్మ, డి.ఇందిరా,సిఈఓ యలమందరావు,డైరక్టర్లు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



# ఛలో మేడిగడ్డకు బయలు దేరిన బీఆర్ఎస్ నాయకులు



మోత్కూర్, మేజర్‌న్యూస్ ః ఛలో మేడిగడ్డకు మోత్కూర్ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం బయలుదేరారు. తరలివెళ్లిన వారిలో మోత్కూర్ మండలపార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు కొండ సోంమల్లు, మాజీ ఎంపిటిసిలు సంగా శ్రీను, పానుగుల విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన చక్కర వీరారెడ్డి



మేళ్లచెరువు మేజర్ న్యూస్ః వేపల సింగారం గ్రామంలో మిట్టగూడెం మసీదు నుండి ఆర్ అండ్ బి రోడ్డు వరకు వేస్తున్నటువంటి సిసి రోడ్డు యొక్క పనులను పరిశీలిస్తున్న మండల పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి, వేపల సింగారం ఎంపిటిసి గోపిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కరాటేలో ప్రతిభ చాటిన సిరిపురం విద్యార్థులు



నడిగూడేం, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌లో సుమన్ చోటో ఖాన్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే పోటీల్లో సిరిపురం హైస్కూల్ విద్యార్థినిలు ప్రతిభన బరిచినట్లు హెచ్‌ఎమ్‌ఎలమర్తి శౌరి తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థినిలకు సీనీ నటుడు సుమన్ బెల్ట్ అవర్డులు ప్రధానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీర్జా షాకీర్ అలీ బేగ్, మాస్టర్ క్రాంతి పాల్గొన్నారు.

# విజయవంతంగా విజయ సంకల్ప యాత్ర సభ

(మొదటిపేజీ తరువాయి)

అనేక విప్లమాత్మక మైన నిర్ణయాలతో దేశం ప్రపంచంలోనే అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని అన్నారు. 500 సంవత్సరాలు హిందువుల కల అయోధ్య లో రామ మందిరం నిర్మాణం కేవలం బిజెపితోనే నరేంద్ర మోడీ కటోర శక్తి, అంకుటిత దీక్ష ద్వారానే సాధ్యమైందని పేర్కొన్నారు దేశ అభివృద్ధి పథంలో మరింత దూసుకెళ్లాలంటే నరేంద్ర మోడీని మూడవసారి ప్రధానిగా ఎన్నుకోవాలని వచ్చే ఎన్నికల్లో బిజెపి కైవసం చేసుకోవాలని ప్రజలు ఒకసారి బిజెపినీ ఆదరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు మాదగాని శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శి, గోలి మధుసూదన్ రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నూకల నరసింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చంద్రశేఖ ర్రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంకణాల శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గార్లపాటి జితేందర్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బండారు ప్రసాద్ పార్లమెంట్ కన్వీనర్, పొతేపాక సాంబయ్య, పెరిక మునికుమార్, దాయం భూపాల్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్, కాసం వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీదేవి రెడ్డి, దుగ్యాల ప్రదీప్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మనోహర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బక్రం శ్రీను పాల్గొన్నారు.

# పేదింట్లో మెరిసిన విద్యా కుసుమం

### ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు



నాగారం, మేజర్‌న్యూస్ ః ఇటీవలే వెలవడిన గురుకుల నియామక ఫలితాలలో నాగారం మండలం ఫణిగిరి గ్రామానికి చెందిన బోడ సంధ్య ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. పిజిటి, జెఎల్, ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకుంటూ పోటీ పరీక్షలకి సన్నద్ధం అవుతూ సెలవు దినాలలో వ్యవయసాయ కూలీ పనులకు కూడా వెళ్లేది. ఇటీవల ప్రకటించిన గురుకుల పీజీటి ఫలితాల్లో ఎంపికై ఇప్పటికే నియామకపత్రం అందుకున్నారు. ఒకేసారి రెండు కొలువులు సాధించటంతో ఆమె కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది తొలగింపు ముగ్గురి ఆత్మహత్యాయత్నం

**నల్గొండ జిల్లా బ్యూరో**





తమను ఉద్యోగం నుంచి తొలగించారనే సమాచారం వినగానే సిబ్బంది నాగమణి, జానకి, లలిత గుర్త తెలియని మాత్రలు మింగి అపస్మారక స్థితిలోకి వెళ్లారు. ఈ క్రమంలో గుర్తించిన తోటి సిబ్బంది వారిని చికిత్స నిమిత్తం అదే ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డుకు తరలించారు. ఇవాళ రెండు గంటలు ఆందోళన చేస్తున్నా ఎవరూ పట్టించుకోవపోవడంతో ఆత్మహ త్యాయత్నానికి పాల్పడినట్లు బాధితులు వెల్లడించారు. అయితే ఈ విషయంలో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉన్నత వైద్యాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# ప్రతిభకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన మంగమ్మ

### ఒకటి కాదు రెండు కాదు నాలుగు ఉద్యోగాలు సాధించిన మంగమ్మ

నడిగూడేం,మేజర్‌న్యూస్:ప్రభుత్వ ఉద్యోగాలు రావు అని నిరాశ చెందుతున్న నిరుదోగులకు నడిగూడేం మండలం రామాపురం కు చెందిన మంగమ్మ స్పూర్తిగా నిలిచింది.ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి పేదరికం ప్రతిభ కు అడ్డు కాదని నిరూపించింది.కెజీబీవీ లో పీజీటీ,గురుకుల పాఠశాల లో పీజీటీ,టీజీటీ,జేఎల్ ఉద్యోగాలుసాధించి గ్రామానికి వన్నె తెచ్చింది.గ్రామానికి చెందిన ఈదయ్య,సుశీల దంపతుల కుమార్తే మంగమ్మ కష్టపడి ఎమ్మెసీ బిఈడీ పూర్తి చేసింది.పది సంవత్సరాల క్రితం తండ్రి మృతి చెందాడు.కాగా తల్లి, అన్నయ్య, స్నేహితుల సూచనల తో ఈ విజయాలు సాధించినట్లు మంగమ్మ పేర్కొంది.

# వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి రాకుండా చూడాలి

### – ఎంపీపీ కొట్టే పద్మ సైదేశ్వరరావు



మేళ్లచెరువు, మేజర్‌న్యూస్ : రామాపురం గ్రామంలో వేసవీ కాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి బడి దగ్గర ఉన్న వాటర్ ట్యాంక్‌కి కనెక్షన్ ఫిట్‌చేసి కొత్త మసీదు, పోస్ట్ ఆఫీస్, తొట వాళ్ల బజారు, సుబ్బంబావి గ్రామపంచాయతీ వరకు పూజ కార్యక్రమంలు నిర్వహించిన నీటిని విడుదల చేసిన మేళ్లచెరువు ఎంపీపీ కొట్టే పద్మ సైదేశ్వరరావు, రంగిశెట్టి సైదయ్య. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కొట్టె మాధవరావు, ఇతర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బీజేపీ విజయ సంకల్ప యాత్రకు మునగాలలో ఘన స్వాగతం



మునగాల, మేజర్‌న్యూస్ : బీజేపీ విజయ సంకల్ప యాత్రకు మునగాలలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు భద్రం రాజు కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రణబోతు శ్రీనివాస్ రెడ్డి, వేముల వీరబాబు, యూత్ అధ్యక్షుడు పనస కోటేష్, ఓబీసీ అధ్యక్షుడు దాసరి మధు, రేపాల బూత్ అధ్యక్షుడు గండు కృష్ణ మూర్తి, నారాయణగూడేం బూత్ అధ్యక్షుడు బెల్లంకొండ గోపి, మెడిసినమెట్ల వెంకటేష్, బాదె అంజి కాసర్ల శ్రీను పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో గొబ్బి మేరమ్మ సేవలు చిరస్మరణీయం

### కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి వేపూరి తిరపతమ్మ సుధీర్

నడిగూడేం, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ బలోపేతం లో గొబ్బి మేరమ్మ సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి వేపూరి తిరపతమ్మ సుధీర్ అన్నారు. శుక్రవారం మండలం లోని చెన్న కేశవాపురం లో మాజీ ఎంపీటీసీ ఉమ్మడి జిల్లా మహిళ సమైఖ్య జనరల్ సెక్రటరి గొబ్బి మేరమ్మ సంతాప సభ లో ఆమే ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులు అర్పించి మాట్లాడారు. మేరమ్మ పుదపు సంఘాల మహిళల సమస్యల పరిష్కారానికి చేసిన కృషి ని మరువలేనిదన్నారు. ఆమే మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. మేరమ్మ ఆశయాలను మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు సాధించాలన్నారు. ఈకార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దున్న శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు కటికలపుల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ ఉపేందర్, ఆర్జున్ రావు, సుబ్బారావు, అంజి, వీరయ్య, విజయ, రామారావు, శ్రీను, అంబేద్కర్, బృందావనపురం, గోపాళ్ళపురం గ్రామ శాఖ అధ్యక్షులు గోవర్ధన్, సోమయ్య, చంద్రయ్య, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలో మెరిసిన ఆణిముత్యం

### ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు



తిరుమలగిరి సాగర్ మేజర్ న్యూస్ : కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని, నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలంలోని శీతల్ తండ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజన బిడ్డ ఇస్లావత్ కపుర పెద్ద కుమారుడు ఇస్లావత్ హనుమ ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి నిరూపించాడు. ఇతడు జాయింట్ సీఎస్ఆర్ యూజీసీ నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్షలో జేఆర్ఎఫ్ సాధించి ఉస్మానియా యూనివర్సిటిలో ఆర్గానిక్ కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్‌లో పీహెచ్‌డి స్కాలర్‌గా పరిశోధన చేస్తున్నాడు. హనుమ ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంపై తల్లిదండ్రులు, మాజీ సర్పంచ్ ఇస్లావత్ చందులాల్, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి

### నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

### దేశవ్యాప్తంగా సోలార్ రూఫ్ టాప్ పథకం అమలు

### ఈస్ట్ సబ్ డివిజన్ అధికారి గౌని సురేష్



నూతనకల్, మేజర్‌న్యూస్ : దేశవ్యాప్తంగా సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ సూర్యాపేట ఈస్ట్ సబ్ డివిజన్ అధికారి గౌని సురేష్ అన్నారు. శుక్రవారం మండలం పరిధిలోని ఆయా గ్రామాలలో పోస్ట్ ఆఫీసుల యందు ఈ పథకానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ లను ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా పరిధిలో గల ప్రతి గ్రామ పోస్ట్ ఆఫీసుల యందు 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్ బిజిలి యోజన పథకం రిజిస్ట్రేషన్లను ప్రారంభించారనీ, దేశ వ్యాప్తంగా ఇండ్లకు సబ్సిడీతో సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్లను నిర్మించి ఇచ్చి నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే ఈ పథకానికి పోస్ట్ ఆఫీస్ అధ్వర్యంలో రిజిస్ట్రేషన్లు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ పథకంకు 1.80 లక్షలు కాగా ఇందులో రూ 78 వేలు సబ్సిడీ ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వినియోగదారులు పోస్టల్ సిబ్బందికి తమ వివరాలు అందిస్తే వారు ఆన్‌లైన్లో నమోదు చేస్తారని వివరించారు. ఆన్ లైన్లో నమోదు అయ్యాక సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తారని, ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు మీ గ్రామ పోస్ట్ ఆఫీసు నందు సంప్రదించ గలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నడిగూడేం, మేజర్‌న్యూస్: మండలం లోని శ్రీరంగాపురం లోని 1,4,5,8 వార్డు ల్లో ఎన్‌జిఆర్‌జీఎస్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు ఎంపిటీసీ శెట్టి జ్యోతి సతీష్ శంకుస్థాపన చేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి ల సహకారం తో గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమం లో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోపాలదాసు గోవిందు, మాజీ సర్పంచ్ లంజపల్లి నాగేశ్వరావు, నాయకులు కొల్లు ప్రసాద్, లంజపల్లి వీరబాబు, చాపల సత్యం, బండారు మంగయ్య, నాగెల్లి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ సోందు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియోను విజయవంతం చేయాలి



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఈనెల 3వ తారీకున (ఆదివారం) నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో మండల వైద్యాధికారి కీసర ఆశ్రిత ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పల్స్ పోలియో కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు. పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించి వారిని పోలియో బారి నుండి కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ తారమ్మ, మాణిక్యమ్మ, జ్యోతి, ఆనంద గౌడ్, సరిత, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి




నూతనకల్, మేజర్‌న్యూస్ : రానున్న వేసవికాలంలో నీటి ఎద్దడిని నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తాగునీటి, సాగునీటి సమస్యలు లేకుండా చూడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో సిపిఎం మండల సీనియర్ నాయకులు బొజ్జ శీను అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి మోడీ అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని గత 17 రోజులుగా ఢిల్లీ పరిసర ప్రాంతంలో రైతాంగం తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని చేస్తున్న ఆందోళనలను కేంద్ర, హర్యాన రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై బుల్లెట్లు పెల్లెట్లు టీయర్ గ్యాస్ ద్వారా దాడులు చేసి దేశానికి అన్నం పెడుతున్న రైతులను గాయాల పాలు చేశారని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించాలని రైతులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని రైతు వ్యతిరేక కరెంటు బిల్లును ఉపసమించుకోవాలని ప్రపంచ వాణిజ్య సంస్థ షరతులకు లొంగరాదని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, గాజుల జానయ్య, సామ సురేందర్ రెడ్డి, తొట్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 16న జాతీయ లోక్ అదాలత్

*నల్గొండ జిల్లా బ్యూరో*

ఈ నెల 16న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి బి. దీప్తి తెలుపుతూ ఈ లోక్ అదాలత్‌లలో సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటారు వాహన ప్రమాద కేసులు, బ్యాంకు రికవరి కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భూవివాదాలు, వినియోగదారుల కేసులు, ఇతర సివిల్ దావాలు పరిష్కరించుకోవచ్చుని, ఇట్టి అవకాశాన్ని కక్షిదారులందరూ వినియోగించుకోని సమన్యాయం, సత్వర న్యాయాన్ని పొంది తమ సమయాన్ని ఆదే చేసుకోవలసిందిగా, ఇప్పటికే దాదాపు 3601 కేసులు రాజీపడదగినవిగా గుర్తించబడినట్లు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, ఇన్సూరెన్స్ అధికారులు, రెవిన్యూ అధికారులు, పోలీసు అధికారులు, బ్యాంక్ అధికారులు తమవంతు సహకారాన్ని అందిస్తారని తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి గృహజ్యోతి పథకం వర్తిస్తుంది

## ఏడి ఈ.నరేష్ కుమార్ రెడ్డి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ జ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకం అర్హులైన విద్యుత్ వినియోగదారులకు అందజేయడం జరుగుతుందని, విద్యుత్ శాఖ. ఏడిఈ. సిహెచ్.నరేష్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని గృహ జ్యోతి పథకం ద్వారా మంజూరైన ఉచిత విద్యుత్ జీరో బిల్లును వినియోగదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహజ్యోతి పథకానికి కావాల్సిన పత్రాలు ఉండి జీరోబిల్లు రానివారు సంబంధిత మండల పరిషత్ కార్యాలయంలో ఫుడ్ సెక్యూరిటీ కార్డు, ఆధార్ కార్డు, కరెంట్ బిల్లుతో ప్రజాపాలన పోర్టల్‌లో సరైన వివరాలు నమోదు చేసి రసీదును పొంది ఎలక్ట్రిసిటీ ఏఈ కార్యాలయంలో, రెవిన్యూ కార్యాలయంలో అందచేసీ విద్యుత్ బిల్లును సవరించి ఇవ్వడం జరుగుతుందని, ఆయన అన్నారు. ప్రజలు గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏడిఈ.నరేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ. జోగుల నరసింహ, సిబ్బంది, ప్రభాకర్, జి.శ్రీనివాస్, యం.యాదగిరి, ఈ.రవీందర్, బి.బాలకృష్ణ, ఎస్.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండలోని ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం




నేపథ్యంలోని నల్లగొండ ఎకనామిక్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఆన్‌లైన్ కోచింగ్ ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులు ప్రకటించిన ఫలితాలలో గురుకుల జూనియర్ అర్థశాస్త్ర ఉపన్యాసకులుగా ఎక్కువ సంఖ్యలో ఎంపిక కావడంపట్ల ఎంవిఎన్ విజ్ఞాన విజ్ఞాన కేంద్రం కన్వీనర్, ఫోరమ్ అధ్యక్షులు డా.అక్కేనపల్లి మీనయ్య ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసినారు. ఎంపికైన వారిలో మమత బోగా, జగదాంబ, లక్ష్మన్ మేదరి, నీలకుమారి, ప్రేమలత దేశపాక, తిరుపతి రమావత్, సవిత.టి, శిరీష, సుజాత, సునీత కాటం, చిరుమర్తి వెంకట్, దయామని ఉన్నారు. వీరి ఎంపిక పట్ల ఫోరమ్ బాధ్యులు, ఫ్యాకల్టీ మెంబెర్స్ భాస్కర్ రెడ్డి, సుల్తానా, డా. అంజిరెడ్డి, డా.వెంకటేశం, డా.కె.శ్రీనివాస్, డా.సరస్వతి, డా.కృష్ణవేణి, రామ్ మోహన్ ముక్కెర, గోపాల్ రెడ్డి - జనరల్ స్టడీస్, ప్రొఫెసర్ ఇంద్రకాంత్ హర్షం వెలిబుచ్చారు. ఫోరమ్ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన సర్వ్ ది పీపుల్ ఫౌండేషన్ బాధ్యులు గణేశ్ గూడా విజ్ఞాన కేంద్ర సేవలను అభినందించారు. ఎంవిఎన్ విజ్ఞాన కేంద్ర ట్రస్ట్ బాధ్యులు నంద్యాల నర్సింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, కార్య నిర్వాహక కార్యదర్శి పుచ్చకాయల నర్సిరెడ్డి ఉద్యోగాలు పొందిన వారికి అభినందనలు తెలిపినారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కూలీల కుటుంబాలకు అండగా ఉంటా

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పద్మావతి

మునగాల,మేజర్‌న్యూస్:మోతె మండల కేంద్రం శిఒవారు లొ బుధవారం జరిగిన ఆటో ప్రమాదం లో మృతి చెందిన వారి కుటుంబాలను గురువారం రాత్రి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి పరామర్శించారు.మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు.మృతుల చిత్ర పటాలకు నివాళులు అర్పించారు.మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ఈకార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు జైపాల రెడ్డి,ఎలక నరేందర్ రెడ్డి,ఉప్పుల జానకి రెడ్డి,కొలిశెట్టి బుచ్చిపాపయ్య,జిల్లేపల్లి వెంకటేశ్వర్లు,బచ్చు అశోక్,వేనేపల్లి వీరబాబు,సుంకర పిచ్చయ్య,రవి ,సోమపంగు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌ని శాలువాతో సత్కరించిన పాశం భాస్కర్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కరీంనగర్ వెళ్తూ మార్గమధ్యలో శుక్రవారం వివేరా హొటల్ వద్ద యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన్నెపల్లి శ్యాంసుందర్ రెడ్డి చందా మహేందర్ గారు ఎంజాల పద్మయ్య, బూర్గు మణికంత గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు





యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : నరసింహుని జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని శుక్రవారం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి శతఘటా భిషేక పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు యాదాద్రి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణచేశారు. నరసింహుని జన్మనక్షత్రం సందర్భంగా ఆలయ ముఖ మండపంలో 108 శత కలశాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి శతకలశాలలోని జలాలకు ప్రత్యేక పూజలు చేసి పాలు, పెరుగుతో వేదమంత్రాల, మంగళ వాయిద్యాల నడుమ అర్చకులు నరసింహునికి అష్టోత్తర శత ఘటాభిషేకం నిర్వహించారు. ఆలయంలో సుమారు ఉత్సవం సుమారు రెండు గంటలు పాటు కొనసాగింది. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారికి పాంచరాత్ర ఆగమశాస్త్ర ప్రకారం ప్రత్యేక పూజలు అర్చకులు, వేద పండితులు నిర్వహించారు. అనుబంధ ఆలయమైన పాత గుట్టలోను స్వాతి నక్షత్ర పూజలు జరిగాయి. స్వామి వారి అష్టోత్తర శతఘటాభిషేకం పూజలో ఆలయ అను వంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఏఈఓ రఘు, సూపరింటెండెంట్ సురేందర్ రెడ్డి, అర్జున్, ఆలయ సిబ్బంది, భక్తులు, పాల్గొన్నారు.

# విద్యార్థులు మానసిక ఆందోళనకు గురికావొద్దు

## - డిఐఈవో ఆర్ దాస్రు

*నల్గొండ జిల్లా బ్యూరో*

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మానసిక ఆందోళనకు గురికావొద్దని ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నామని డిఐఈవో ఆర్ దాస్రు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో టెలి మానస్ హెల్ప్‌లైన్ నంబర్లు 14416, టోల్ ఫ్రీ నెంబర్ 1-800-891-4416ను ప్రదర్శించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రిన్సిపల్ సెక్రటరీ ఎడ్యుకేషన్, తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ ఇచ్చిన సూచనల్ని ఇంటర్మీడియట్ కోర్సులు నిర్వహిస్తున్న ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ పాటించాలన్నారు.

# పోలియో నిర్మూలనకు తల్లిదండ్రులు సహకరించాలి

## డాక్టర్ నిర్మల్ కుమార్




తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఈనెల 3వ తేదీ ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించబోయే పల్స్ పోలియో కార్యక్రమంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించి పోలియో నిర్మూలనకు సహకరించాలని సూపరింటెండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ కోరినారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో తుంగతుర్తి మెయిన్ రోడ్డు పై నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మాట్లాడినారు. తుంగతుర్తి ఆరోగ్య కేంద్రం పరిధిలో 4 రూట్లలో 36 పోలియో చుక్కల కేంద్రాలలో 0 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలు సంఖ్య 4374 పోలియో చుక్కలు వేయడానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంచార జాతులు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రదేశాలు, ఉండే పిల్లలకు మొబైల్ టీం ద్వారా పోలియో చుక్కలు వేస్తారని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌హెచ్‌ఓ సముద్రాల సూరి, రవికుమార్, డి.పి.ఎమ్.ఓ సురేష్, పిహెచ్ఎన్ సైదమ్మ, హెచ్.వి జానకమ్మ, నవీన్, వేణుగోపాల్, హెల్త్ అసిస్టెంట్స్ యాదగిరి, నరసింహ చారి, సోమన్న, ఏఎన్ఎంలు రజిత, నాగలక్ష్మి, స్వాతి, జయమ్మ, స్వర్ణలత, కమల, మౌనిక, ఉమా, భారతి, శైలజ నాగమణి, స్వరూప, స్వప్న, రూప, వివిధ గ్రామాల ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం. 18,19,053. శుక్రవారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిదేవస్థానంలో గల కళ్యాణమూర్తులకు 250 గ్రాముల బరువు గల రెండు బంగారు కిరీటాలు, ఒక అభయ హస్తం ఆభరణములను విరాళంగా తడకమల్ల కృష్ణ మూర్తి, లక్ష్మీ, యశ్వంత్ కుమార్, భవాని దంపతులు, శ్రీవల్లి మహాలక్ష్మి, హైద్రాబాద్ వారు ఆలయ అధికారులకు విరాళంగా అందజేశారు.

# అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

## –కాంగ్రెస్ యువనాయకుడు వనం లక్ష్మీకాంత్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 1) ః అల్లా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కాంగ్రెస్ యువనాయకుడు వనం లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి గేట్‌సమీపంలో నూతనంగా నిర్మించిన జామియా మసీద్ ప్రారంభోత్సవంలో వనం లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ దైవారాధన కలిగి ఉండి, సర్వమతాలను గౌరవిస్తూ ముందుకు సాగడమే నిజమైన దైవభక్తి అని అన్నారు. ఈకార్యక్రమంలో జామియా మసీద్ నిర్మాత దాత గయాసుద్దీన్, ఈర్లపల్లి మాజీ ఉపసర్పంచ్ కొల్లగల్ల స్వర్ణలతాభాస్కర్, మాజీ వార్డు సభ్యులు మోదినిషా, ఖాజా, ముస్లీం మత పెద్దలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# సేవాలాల్ సేన మండల కమిటీ ఎన్నిక



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 01): కందుకూరు మండల సేవాలాల్ సేన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురామ్ రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీమ్‌లాల్ పవార్, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ అధ్యక్షుడు విస్లావత్ శ్రీనునాయక్, జిల్లా ప్రధానకార్యదర్శి కొర్ర రాజునాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటైన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా జర్పుల రవినాయక్, ప్రధానకార్యదర్శి కొర్ర రమేష్ నాయక్, గౌరవ అధ్యక్షుడు బానావత్ బాలు నాయక్, కార్యనిర్వహక అధ్యక్షుడు రమావత్ రవి నాయక్, ప్రచారకార్యదర్శి మూడావత్ గవర్ధన్ నాయ్, కోశాధికారి సబావత్ కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నాయఖ్, లోకేష్ నాయక్, మోతిలాల్ నాయక్, కొర్ర రాజు నాయక్, శంకర్ నాయక్, కార్యదర్శులు వాంకడావత్ వినోద్ నాయక్, సౌమ్య నాయక్, రామచంద్రానాయక్, జగన్,శ్రీను నాయక్‌లు ఎన్నుకున్నారు.

★రైతు సేన కమిటీ: అధ్యక్షుడుగా హట్యా నాయక్, సీతా నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్లా నాయక్,ఉపాధ్యక్షుడు పాత్లావత్ బన్సిలాల్ నాయక్, కార్యదర్శి లచ్చు నాయక్,

★సేవాలాల్ యువసేన అధ్యక్షుడు దేవేందర్ నాయక్, ప్రధానకార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు అమరేందర్,జైపాల్ నాయక్, కృష్ణ నాయక్, గణేష్ నాయక్,వెంకటేష్ నాయక్, కార్యదర్శుల పత్లావత్ హరినాయక్, దేవ్‌సింగ్ నాయక్, సురేష్ నాయక్‌లను ప్రకటించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

## కొల్కులపల్లి మల్లు అనంతరాములు కాలనీలో రూ.10లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లను పర్యవేక్షించిన ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 01): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పదేండ్ల కాలంగా సాగిన నియంత పాలన ముగిసి రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ఆరంభమైందని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొల్కులపల్లి ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలను అమలుచేస్తూ మాట నిలుపుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనకు అన్నివర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలోని డాక్టర్ మల్లు అనంతరాములు కాలనీలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం నిధులు 10లక్షల రూపాయలతో స్థానిక సరాబు యాదయ్య ఇంటి నుండి ఏనుక లింగయ్య ఇంటి వరకు, అదే విధంగా ఆర్ అండ్‌బి రహదారి నుండి గుండమల్ల సత్తయ్య ఇంటి వరకు ఎన్నికల కోడ్‌కు ముందు ప్రారంభించిన రెండు సి.సి రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం పంచాయతిరాజ్ ఇంజనీరింగ్‌శాఖ డిప్యూటి ఇంజనీర్ శ్రీనివాస్‌రెడ్డి, మాడ్గుల మండల సహాయ ఇంజనీర్ సూర్యవంశీ, స్థానిక నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రెండింటిని అమలుచేయగా ఇటీవల చేవేల్ల జనజాతర సభ వేదికగా మరో రెండు గ్యారంటీలను అమలుచేసి ప్రజల ఆధరాభిమానాలు కైవసం చేసుకుంటున్నట్లు



తెలిపారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలోని 17 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ప్రజల అండదండలతో భారీ మెజార్టీని దక్కించుకొని ఘనవిజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సిసి రోడ్లను పర్యవేక్షించిన సమయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పగడాల కృష్ణయ్య, పగడాల రాములు, జెనిగెల దుర్గాప్రసాద్, బుర్రి కరుణాకర్, సాత్విజన్ తదితరులున్నారు.

# ఒకే నెలలో 4 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతి

## - పట్టుదల ఉంటే ఏదైనా సాధ్యమని నిరూపణ - అభినందించిన కుటుంబ సభ్యులు





కందుకూరు, మేజ్‌న్యూస్ ( మార్చి 01): తెలంగాణ ప్రభుత్వంలో గురుకుల బోర్డు విడుదల చేసిన ఫలితాలలో ఒకే నెలలో 4 ప్రభుత్వం ఉద్యోగాలు సాధించిన యువతి శభాష్ అనిపించింది. వివరాలలో వెళ్తే రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం నేదునూర్ గ్రామానికి చెందిన అర్ఫా గురుకుల విభాగంలో డిగ్రీ లెక్చరర్ (గణితం), జూనియర్ లె క్చరర్ (గణితం),పీజిటీ ( గణితం), టీజీటీ ( గణితం)లో ఉద్యోగాలు సాధించి ప్రభంజనం సృష్టించింది. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చనే నిరూపించిన అర్ఫా మాట్లాడుతూ...తన భర్త ఎండి సల్మాన్ ప్రభుత్వం ఉపాధ్యాయ వృత్తిలో ఉండి నన్ను ప్రోత్సహించడంతో తాను ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు. నా చిన్ననాటి కల నేరవేరినందుకు ఆనందంగా ఉందన్నారు. నేటి విద్యార్థులు విజ్ఞాన వంతులు చేయడానికి డిగ్రీ లెక్చరర్ ఉద్యోగం ఎంచుకున్నట్లు పేర్కొన్నారు. దీనితో అర్ఫాను కుటుంబ సభ్యులు అభినందించారు.

# మెగా డీఎస్సీ ప్రకటించడం పట్ల హర్షం

## వ్యక్తం చేసిన ఇమ్మిడి ప్రవీణ్ పటేల్



మహేశ్వరం,మేజర్‌న్యస్(మార్చి 1): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల శ్రేయస్సు కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించడం పట్ల మహేశ్వరం మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు ఇమ్మిడి ప్రవీణ్ పటేల్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు తీపికబురును అందించారు. గత ప్రభుత్వం పేపర్ లీకులతో విసిగి చెందిన నిరుద్యోగులు ఉద్యోగాలు వ స్తాయా రావా అనే ఆవేదనలో ఉన్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెల్లడించిన డీఎస్సీ నోటిఫికేషన్‌తో నిరుద్యోగులకు ధైర్యాన్ని నింపిందని అన్నారు. ఈ దిశలోనే నోటిఫికేషన్ ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వానికి ,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నిరుద్యోగుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# పేకాట ఆడుతూ ఎస్వోటీ పోలీసులకు పట్టుబడ్డ పేకాట రాయుళ్లు



మొయినాబాద్ మేజర్ న్యూస్ : పేకాట ఆడుతూ ఎస్వోటీ పోలీసులకు ఐదుగురు పేకాటరాయిలు పట్టుబడ్డ సంఘటన శుక్రవారం మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామ రెవెన్యూ పరిధిలో గండిపేట్ చెరువు సమీపంలో ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారం తెలుసుకున్న ఎస్ఓటి పోలీసులు పేకాట స్థావరం పై దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు వారిలో హిమైత్ నగర్ గ్రామానికి చెందిన మహేందర్ కె నాగేష్ బి మల్లేష్ ఎస్ శ్యామ్ ఎస్ రాజు లు ఉన్నారు వీరిలో మాజీ ఉపసర్పంచ్ షాబాద్ శ్యామ్ ఉండడం విశేషం వీరి నుండి 34,000 రూపాయల నగదు ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు ఎవరైనా సరే చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# మాక్ పోలింగ్‌పై విద్యార్థులకు అవగాహన





ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 01): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పోల్కంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికల నిర్వహణ మాక్ పోలింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం విద్యార్థులే ఎన్నికల అధికారులుగా, అభ్యర్థులుగా నామినేషన్ లు దాఖల చేయడం, పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు జారి చేసారు. పాఠశాలలో పూర్తిగా ఎన్నికల వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలు ఏ విధంగా వినియోగించుకోవాలనేది విద్యార్థులకు మాక్ పోలింగ్ పై అవగాహన కల్పించారు. ఓటు హక్కు వచ్చిన ప్రతి పౌరుడు ఓటు వినియోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో పోటీలో ఉన్న అభ్యర్థులు చేస్తున్న ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా తాము ఎంచుకున్న అభ్యర్థికే ఓటు వేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,ఇందిరా, సలీం, దత్తాత్రేయ, అశ్విని, విద్యార్థులు, పాల్గొన్నారు.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ–పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో
భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందిపుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ – బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి అదే ధీరగుణం అంటాడు శ్రీశ్రీ. అందుకే ఆదర్శ సమాజ నిర్మాణానికి అందరం అంకితమవుదాం. అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టు అన్నం ముద్దలాంటి ఆశయాన్ని అందరం కలిసి, పంచుకుందాం. యుద్ధరంగమైన జీవితాన్ని ఒక్కటిగానే ఎంచుకుందాం.

# జీఎస్టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలుపుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి. ప్రజలెవ్వరూ కోరకుండా పన్నుల విధానాలలో పాలకులు మార్పులు ఎందుకు చేస్తున్నారు? అసలు దేశమంతా ఒకే పన్ను పద్ధతి పాటించాలని ఎవరు బలవంత పెట్టారు? కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తుల పంచన చేరారు. ముందు రిటైల్ రంగంలో సంస్కరణలు చేశారు. వాల్‌మార్ట్ లాంటి సంస్థలకు స్వదేశీ గుత్త సంస్థలకు తలుపులు తెరిచారు.

కార్పొరేట్ పంజరంలో చిక్కిన అధికార పార్టీ చిలుకలు ఒకే దేశం ఒకే పన్ను ఉండాలనే చిలుక పలుకులు పలికారు. ప్రజలకు లాభం జరుగుతుందని ప్రచారం చేశారు. ఏకాభిప్రాయ సాధన పేరుతో అనేక ప్రయత్నాలు చేసి, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా ఒకే పన్ను ఆమోదింపజేసుకున్నారు. ఫెడరల్ వ్యవస్థపై వేటు వేశారు. గతంలో పన్నుల వ్యవస్థ కేంద్రం చేతిలో ఉండాలా రాష్ట్రం చేతిలో ఉండాలా అని రాజ్యాంగ నిర్మాతలు చర్చించి ప్రత్యక్ష పన్నులు కేంద్రం, పరోక్ష పన్నులు రాష్ట్రాలకు హక్కు భుక్తం చేశారు. ఒకే పన్ను విధానం రావడంలో కేంద్రం ముందు రాష్ట్రాలు సాగిలపడే పరిస్థితి వచ్చింది. వస్తుసేవల పన్నును నిర్ణయించడానికి జీఎస్టీ కౌన్సిల్ ఏర్పడింది. గతంలో పరోక్ష ప్రత్యక్ష పన్నుల వసూలు ఉండేది. ఇప్పుడు మొత్తం పన్నులను మూడు కేటగిరీలుగా విభజించి పన్నులు వేయాలని నిర్ణయించారు. జీఎస్టీ సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి తారక రామారావు కొత్తచట్టం వలన రూ. 11వేల కోట్ల భారం తెలంగాణపై పడుతుందని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఇన్ని భారాలు పడితే దేశ ప్రజలపై ఎంత భారం పడుతుందో తలుచుకుంటేనే కడుపు తరుక్కుపోతోంది. ముందూ వెనకా ఆలోచించకుండానే టీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రం అడిగిందే తడవుగా జీఎస్టీని ఆమోదించిన ఫలితంగా ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు పడుతున్నాయి. వస్తుసేవల పన్ను విధానంలో మార్పులు జరగాలంటే కేంద్రానికి ఇష్టం లేకుండా ఏదీ జరగదు.

# తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రతి విద్యార్థి తమ జీవితంలో ప్రత్యక్ష దైవాలు అయిన తల్లిదండ్రులను గౌరవిస్తూ వారి ఆశలు, ఆశయాలను గుర్తించి మంచి ప్రవర్తనతో సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు తెచ్చుకొని తద్వార వారి కలలను సహకారం చేయాలని శ్రీచైతన్య పాఠశాలల ఏజీఎం మురళీకృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక శ్రీ చైతన్య పాఠశాల టాలెంట్ డిఎస్ బ్రాంచ్ నందు స్మార్ట్ లివింగ్ ప్రోగాంలో భాగంగా జరిగిన ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులను పాదపూజతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆర్ఐ దండా వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ శేషుబాబు, డీన్ చంద్రశేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ : దేవర కొండ నియోజకవర్గంలోని చందం పేట పొగిళ్ల(చెంచుకాలనీ), రేకుల వలయం, పాత కంబాలపల్లి రేకుల గడ్డ, చిత్రియాల, పెద్దమూల, గాగిళ్లపూర్, గన్నెరపల్లి, మానవత్ తండా గ్రామాలలో 2 కోట్ల 11 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శంకుస్థాపన చేశారు. రేకులవలయంలో చెంచులతో మాట్లాడి వారు ఎదుర్కుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిత్రియాల పిఎసీఎస్ చైర్మన్ జూల నర్సింహారెడ్డి, ఎంపిపి పార్వతి చందునాయక్, జెడ్పిటిసి బుజ్జి లచ్చిరాం నాయక్, దేవరకొండ ఎఎంసి మాజీ చైర్మన్ వెంకటయ్యగౌడ్, పీసీసీ మాజీ అధికార ప్రతినిధి ఎంఎ సిరాజ్ ఖాన్, తిమ్మాపురం పిఏసీఎస్ చైర్మన్ శ్రీశైలం యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, పిఏసిఎస్ వైస్ చైర్మన్ లచ్చిరాం నాయక్, ఎంపిటిసి కోటి లక్ష్మనాయక్, మంజుల మోతిలాల్, రజిత రామకృష్ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాలభైరవ స్వామివారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట కొండపైన భక్తులకు కొబ్బరికాయలు కొట్టే స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు. అని గమనించి భక్తుల కోసం కొబ్బరి కాయలు కొట్టే స్థలాన్ని ఏర్పాటు చేసి కొబ్బరికాయలు కొట్టడం ప్రారంభించారు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మున్సిపల్ చెర్మెన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ స్వామి వారి దర్శన అనంతరం యాదాద్రి మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ స్వాతి నక్షత్రం సందర్భంగా సైదాపురం గ్రామంలో వున్న శ్రీ కాలభైరవ స్వామి వారిని దర్శించుకుని అనంతరం నల్ల ఆవు గోమాత పూజలో పాల్గొన్నారు.

# కాలేశ్వరం ప్రాజెక్ట్ పై సెట్టింగ్ జడ్జితో ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలి

## గట్టుప్పల్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రావుల రమేష్

మునుగోడు, మేజర్‌న్యూస్ : కాలేశ్వరం ప్రాజెక్ట్ పైన సెట్టింగ్ జడ్జితో ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలి అని గట్టుప్పల్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రావుల రమేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ మేడిగడ్డ పర్యటనను అయన తీవ్రంగా ఖండించినారు. అది మేడిగడ్డ కాదు మేడిపండు లాగా కూడా నిర్మాణం జరగలేదని విమర్శించారు. బారి అవినీతి చేసి ఏమి తెలియని నంగనాచి లాగా మళ్లీ మేడిగడ్డ పర్యటనని వెళుతున్నారని బిఆర్ఎస్ నాయకులు వెళ్లడం సిగ్గుచేటు అన్నారు. ప్రాజెక్టుల పైన కొంచమైనా అవగాహన ఉండాలని లేనిచో సీఎం రేవంత్ రెడ్డి లేదా మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దగ్గర నేర్చుకోవాలని పేర్కొన్నారు. మునుగోడు రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వస్తే బిఆర్ఎస్ నాయకులు మొత్తం జైలు పాలు కావాల్సి వస్తుంది అని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదగిరి రెడ్డి, టేకుమట్ల శ్రీరాములు, నగేష్, రవీందర్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కొండపైన కొబ్బరికాయలు కొట్టే స్థలాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : కొబ్బరికాయ కొట్టే స్థలాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం కృషి ఉంటుందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం రోజు యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. అర్చకులు అధికారులు ప్రత్యేక స్వాగతం పలికి ఆశీర్వచనం చేసి లడ్డు ప్రసాదం అందజేశారు. కొండపైన తూర్పు రాజగోపురం ఎదురుగా ఉన్న క్యూ లైన్ల సమీపంలో స్వామి వారికి మొక్కు చెల్లించుకొని కొబ్బరి కాయలు కొట్టే స్థలాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. గతంలో భక్తులు మొక్కులు తీర్చుకోవటం కోసం స్వామివారిని దర్శించుకొని కొబ్బరి కాయలు కొట్టే వారు కానీ ఆలయ అభివృద్ధి పేరు మీద కొబ్బరి కాయలు కొట్టే స్థలం లేకుండా చేయడం జరిగిందని, మళ్ళీ ఈ ప్రజాపాలనలో కొబ్బరికాయలు కొట్టేందుకు స్థలం ఏర్పాటు చేసి ప్రారంభించటం సంతోశంగా ఉందన్నారు. అదేవిధంగా భక్తులు నిద్ర చేయడం కోసం డార్మెంటరీ హాల్ నిర్మాణంతో పాటు తాత్కాలిక హాల్ ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఆలేరులో ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి యుద్ధ ప్రాతిపదికన పలు పనులను పునరుద్ధరించామని తెలిపారు 300 మంది ఆటో కార్మికులకు విముక్తి చేసి కొండపైకి అనుమతించడంతోపాటు డార్మెంటరీ హాల్ నిర్మాణం, కొబ్బరికాయలు కొట్టడానికి స్థలాన్ని ఏర్పాటు చేసి,అర్చకులకు వసతులు ఏర్పాటు చేయడంలో ముందుకు వెళ్తున్నామని అన్నారు. అదేవిధంగా ఆలయంలో అర్చకులకు ప్రత్యేక వసతులు కల్పించి దానితోపాటు ఎక్కువ నిధులు ఇచ్చిఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. యాదాద్రి, భద్రాద్రి అని ఆంధ్ర పేర్లు పెట్టడం సరికాదని త్వరలో యాదాద్రిని యాదగిరిగుట్టగా మార్చబోతున్నామని అన్నారు. మరో 15,నెల రోజులలో రివ్యూ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. దానితోపాటు యాదాద్రి ఆలయ అర్చకుల కోసం రెస్ట్ రూమ్, వాష్ రూమ్ నిర్మాణం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం. రామకృష్ణారావు, అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఏఈఓలు రామ్మోహన్, రఘు, కాంగ్రెస్ పట్టణ నాయకులు, ఎంపీపీ చీర శ్రీశైలం, మున్సిపల్ చైర్ పర్సన్ సుధా హేమెంధర్ గౌడ్, భరత్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, కొండపైన వ్యాపారులు కె.రమేష్, అధ్యక్షుడు గడ్డమీది మాధవులు, తడక వెంకటేష్, గడ్డమీది రాజు, శేఖర్, రాణి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

మోత్కూర్ మేజర్ న్యూస్: మోత్కూర్ మున్సిపాలిటి పరిధిలోని ధర్మాపురం గ్రామంలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవాన్ని శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలంయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యావాహచనం, రక్షాబంధనం, హోమము నిర్వహించి అనంతరం ఆంజనేయ స్వామికి పంచామృతాలతో అభిషేకం చేసి సింధూర పూజ, వేద



ఆశీర్వచనం నిర్వహించారు. పూజా కార్యక్రమాలు మోత్కూర్ ప్రదీప్ శర్మ ఆధ్వర్వంలో సందీప్ శర్మ, మణి శర్మలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్ర మంలో భక్తులు అనంతరెడ్డి, కృష్ణారెడ్డి, పద్మమ్మచ ఉపేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రమేష్ రెడ్డి, మధు, యశ్వంతా చారి, రమేష్, కనకయ్య, శ్రీధర్‌రెడ్డి, లింగయ్య, రాములు, మధుసూధన్ రెడ్డి, గోపిరెడ్డి, రాంరెడ్డి, మధనాచారి, రాజశేఖర్ రెడ్డి, మధు భక్తులు తదితరులు పాల్గొన్నారు.